నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
10 ఏప్రిల్ 2024
పేజీలు 8




# బీఎస్సీ (రీసెర్చ్) @ ఐఐఎస్సీ



**దేశంలో రీసెర్చ్‌కు ప్రఖ్యాతిగాంచిన విద్యాసంస్థ ఇది. అంతేకాదు ప్రపంచ ర్యాంకింగ్స్‌లో భారత్ నుంచి కొన్నేండ్లుగా టాప్‌లో నిలుస్తున్న విద్యా సంస్థ. ఇది యూజీ, పీజీ, రీసెర్చ్ ప్రోగ్రామ్‌లను అందించడంలో ఐఐటీలతో పోటీ పడుతున్నది. ప్రధానంగా రీసెర్చ్‌పై ఆసక్తిగల విద్యార్థులకు ఈ సంస్థ కల్పతరువు. ఈ సంస్థలో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైన నేపథ్యంలో ఆ సంస్థ అందించే కోర్సులు, ఎంపిక విధానం తదితరాలు సంక్షిప్తంగా నిపుణ పాఠకుల కోసం..**

ఐఐఎస్సీ: బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్సీ). దీన్ని జెంషెడ్‌జీ టాటా మానస పుత్రికగా పిలుస్తారు. 19వ శతాబ్దం చివరలో ప్రముఖ విద్యావేత్త బుర్జోర్జీ పాదుషా నేతృత్వంలో ఈ సంస్థ ఏర్పాటుకు కమిటీని వేశారు. 1909, మే 27న 371 ఎకరాల విస్తీర్ణంలో దీన్ని ప్రారంభించారు. మొదట్లో జనరల్ అండ్ అప్లయిడ్ కెమిస్ట్రీ, ఎలక్ట్రికల్ టెక్నాలజీ విభాగాలతో ఈ సంస్థ ప్రారంభమైంది. ప్రస్తుతం 40కి పైగా విభాగాలతో ఆరు ప్రధాన సబ్జెక్టుల్లో పలు ప్రోగ్రామ్‌లను అందిస్తుంది.

## అందిస్తున్న కోర్సులు

- బీఎస్సీ (రీసెర్చ్ ప్రోగ్రామ్), ఎంటెక్, ఇంటిగ్రేటెడ్ పీహెచ్‌డీ, ఎంటెక్/ఎండిజైన్, ఎం.మేనేజ్‌మెంట్, పీహెచ్‌డీ.

ప్రోగ్రామ్: బీఎస్సీ (రీసెర్చ్)

- ఇది నాలుగేండ్ల కాలవ్యవధిగల కోర్సు. ఈ కోర్సును 2011 నుంచి ప్రారంభించారు. 8 సెమిస్టర్లు ఉంటాయి. ఈ కోర్సులో విద్యార్థులు ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్, బయాలజీ, ఎర్త్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్, మెటీరియల్స్‌ను చదవాలి. నాలుగో సంవత్సరం విద్యార్థులు మార్కులు, ఆసక్తి ఆధారంగా స్పెషలైజేషన్ సబ్జెక్టును ఇస్తారు. బీఎస్సీ రీసెర్చ్‌తోపాటు మరో ఏడాది అంటే ఐదో ఏడాది చదివితే మాస్టర్ ఆఫ్ సైన్స్ డిగ్రీని ప్రదానం చేస్తారు. ఈ సంస్థ ఎటువంటి ఇంజినీరింగ్ కోర్సులను అందించదు.

## ఎవరు దరఖాస్తు చేసుకోవచ్చు ?

- ఈ కోర్సు చేయడానికి కనీసం 60 శాతం మార్కులతో 2023లో ఇంటర్‌లో (మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ ప్రధాన సబ్జెక్టులుగా చదివిన వారు). ఉత్తీర్ణులైన వారు లేదా 2024లో ఇంటర్ సెకండియర్ పరీక్షలు రాయనున్నవారు/ రాసిన వారు అర్హులు.

## ఎంపిక విధానం

కింది పేర్కొన్న నాలుగు విధానాల్లో ఏదో ఒక దాని ద్వారా ప్రవేశాలు పొందవచ్చు

1. జేఈఈ మెయిన్-2024
2. జేఈఈ అడ్వాన్స్‌డ్-2024
3. నీట్ (యూజీ)-2024
4. ఐసర్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (ఐఏటీ)-2024

**నోట్:** పైన పేర్కొన్న నాల్గింటిలో ఏదో ఒక దానిలో అర్హత సాధించి ఉండాలి.

- ఐసర్ ఏఏటీ ద్వారా ప్రవేశాలు పొందాలనుకునే వారు ఐఐఎస్సీకి ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. వివరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

**స్కాలర్‌షిప్స్:** సంస్థలో ప్రవేశాలు పొందిన విద్యార్థులందరు స్కాలర్‌షిప్‌కు అర్హులు. ఇన్‌స్పైర్/ఐఐఎస్సీ ప్రొమోషనల్ స్కీం, ప్రవేశాలు పొందిన ఎంట్రీ మోడ్‌ను బట్టి స్కాలర్‌షిప్స్‌ను సంస్థ అందిస్తుంది. దేశ, మల్టీనేషనల్ ఏజెన్సీలు, బిజినెస్ హౌజెస్ ప్రతిభావంతులైన విద్యార్థులకు రకరకాల స్కాలర్‌షిప్స్‌ను ఆఫర్‌చేస్తున్నాయి.

### ముఖ్యతేదీలు

- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **ఫీజు:** జనరల్/ఓబీసీలకు రూ.500. ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీ అభ్యర్థులకు రూ.250/-
- **చివరితేదీ:** మే 7
- **వెబ్‌సైట్:**https:// bs-ug.iisc.ac.in



కేశవపంతుల వేంకటేశ్వర శర్మ